# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

## శతాబ్దికుందులు

ముదిగొండ శివకౌముదీదేవి

నాకు ఉదయం కొంచెం ఆలస్యంగా నిద్రలేవడం అలవాటు. ఎనిమిది గంటలకి లేదా ఏడున్నరకి అట్లా లేస్తుంటాను.

రోజూ నేను ఉదయం లేచి ముఖం కడుక్కొని, అమ్మని కాఫీ అడిగి న్యూస్ పేపర్ చూసేవేళకి వంట కమ్ పూజ గదిలోంచి అగరువత్తుల పరిమళాలతో, పూవుల సుగంధంతో పాటూ అమ్మ చదివే మంత్రాల సుశబ్దంతో పాటూ ఘంటా నాదం కూడా వినిపిస్తూ ఉంటుంది.

ఆ ఘంటారావం వినిపించగానే నేను వంటగది గడప బయటదాకా వెళ్ళి అక్కడ నిలబడి దూరం నుంచే హారతి కళ్లకి అద్దుకుంటాను. అగరువత్తులు, కర్పూర సురభిళత్వం నన్ను ఆనందింపచేస్తూంటే కాఫీ తాగుతూ రేడియోలో ఉదయమే వచ్చే ఇంగ్లీషు వార్తలు విని కర్ణాటక సంగీతం కోసం ఎదురుచూస్తాను. ఇవాళ ఎవరు పాడుతారా, గాత్రం వస్తుందా, వాద్య సంగీతం వస్తుందా అని ఎదురు



## బాకీ

''అన్నయ్యగారూ! మీరు మావారికి బాకీ వున్నారటగా. చాలాకాలం అయిందిట. తీర్చే పరిస్థితిలో లేరని మావారు చెప్పారు''

''అవునమ్మా. కొద్దిరోజులు ఆగండి''

''మీరు బాకీ తీర్చవద్దు. రద్దు చేస్తాను''

''అవునా? ఎలా?''

''మీరు కందిపచ్చడి, సాంబారు, బంగాళాదుంపల వేపుడు, కరివేపాకు పొడి బాగా చేస్తారటగా. ఆ నాలుగు రకాలూ మావారికి నేర్పించండి. మీ బాకీ కొట్టేస్తాను''

## వంట

''మా అమ్మ మూడురోజుల నుండి అన్నం తినడం లేదురా'' దిగులుగా చెప్పాడు నవీన్.

''అయ్యో... ఆరోగ్యం బాగాలేదా ఏం?'' ఆదుర్దాగా అడిగాడు గోపి.

''ఆరోగ్యం బాగానే వుందిరా. మా నాన్న ఊళ్ళో లేరు''

''అదీ సంగతి. భర్త లేరని దిగులుపడి వుంటారు.''

''అదేంకాదు. వేరే వాళ్ల చేతి వంట మా అమ్మకు సయించదు''

**-పసుపులేటి సాయిలక్ష్మి** (నెల్లూరు)

## కథ

''ఇప్పుడు మీరు కుందేలు, తాబేలు కథ విన్నారు కదా. ఈ కథ నుండి మీరేం గ్రహించారు?'' ప్రశ్నించాడు మాస్టారు.

''దీనినిబట్టి చూస్తే కుందేళ్ళు మనమనుకున్నంత వేగంగా పరుగెత్తలేవని తెలుస్తోంది మాస్టారూ'' ముక్తకంఠంతో బదులిచ్చారు విద్యార్థులు.

**-ఎస్.వేణుగోపాల్** (మల్కాపురం)




చూస్తాను.

నేను దినపత్రికలో రాజకీయ, ఆర్థిక వార్తలు చూస్తూంటే రేడియోలో ఏ విద్వాంసుడో గాత్రం పాడుతుంటే ఆ ఆలాపనలో ఏ అన్నవరపు రామస్వామో, మారెళ్ళ కేశవరావో వయోలిన్ వాద్యంపై సంగతులు పలికిస్తుంటే ఆ సంగీత ఝరిలోనూ తేలిపోతూ ఉంటాను.

ఉదయపు స్వచ్ఛత గాలిలో, కాంతిలోనూ ప్రకటితమవుతూ ఉంటుంది. కాఫీ పరిమళాలు అందుకు దోహదం చేస్తాయి. రోజు ఉత్సాహ భరితంగా ప్రారంభమవుతుంది. అది నాకెంతో ఆనంద దాయకంగా ఉంటుంది.

నేను స్నానం చేసి పూజ చేసుకునే టైంకి అంతకుముందు అమ్మ దేవుడి ముందు వెలిగించిన కుందులు దీపం కొండెక్కి ఉంటాయి. అయినా కుందులు ఇంకా వేడిగానే ఉంటాయి.

నేను వేరే కుందుల్లో దీపారాధన చేస్తుంటాను. కాని అమ్మ దీపారాధన చేసే కుందులు ప్రత్యేకమైనవి.

అవి ఇత్తడివి, మా తాతమ్మ అంటే తాతగారి తల్లి నాటివి. అంటే వాటి వయస్సు వంద సంవత్సరాలు. ఆరంగుళాల ఎత్తులో, మధ్యలో సన్నగా క్రింద గుండ్రంగా ఒక పళ్లెం బోర్లించినట్టుండి, పైన ఒక పళ్ళెం పెట్టినట్లుగా గుండ్రంగా ఉంటాయి.

మా తాతమ్మ కాలం నాటినుంచీ ఆ కుందులే పూజకి వాడుతున్నారు మా ఇంట్లో. మా తాతమ్మ మా బామ్మకి ఇచ్చింది. బామ్మ మా అమ్మకి ఇచ్చింది పెద్దకోడలు కదా అని.

అమ్మ చాలా సంవత్సరాలుగా అవే కుందులు ఉపయోగిస్తోంది, తనకి నాన్న వెండి కుందులు కొని ఇచ్చినా. వెండి కుందులు బీరువాలో దాచి ఏ పండుగకో, పబ్బానికో వాడుతుంది.

అమ్మకి పూజ మంటపం దగ్గర దీపాలు దేదీప్యమానంగా వెలుగుతూ ఉండాలి. పూజగదిలో దేవుడి సింహాసనం పూలతో పరిమళిస్తూ అంతా శోభాయమానంగా ఉండాలి.

దీపాలు వెలిగించిన తర్వాత గంటసేపైనా వెలగాలి.

ఇదివరకు అట్లాగే వెలిగేవి.

కానీ ఆ ఇత్తడి కుందులు ఈమధ్య ఎట్లాగో చిల్లులు పడినాయి.

దాంతో నూనె అంతా పూజ మంటపం నిండా ఒలికిపోతోంది.

దీపాల్లో ఒత్తులకి నూనె అందక అవి నిలచి వెలగడం లేదు.

దీంతో అమ్మకి చిరాగ్గా ఉన్నది.

''ఆ కుందులు మార్చేసి వేరేవి కొందాం'' అంటుంది బామ్మతో.

బామ్మ వద్దంటుంది.

''అవి వందేళ్లనాటివి. మా అత్తగారు నాకు ఇచ్చింది. మనకి అచ్చివచ్చినవి'' అంటుంది.

''కావాలంటే వేరేవి కూడా కొని వీటి పక్కన వెలిగించు'' అంటుంది బామ్మ.

''నాలుగు దీపాలా, ఎంత నూనె ఖర్చుగానూ'' అంటుంది అమ్మ.

* * *

నేను బ్యాంకులో క్లర్కుని.

ఎం.ఎస్సీ పూర్తిచేసి ఆంధ్రాబ్యాంకులో క్లర్కుగా చేరాను మూడేళ్ల క్రితం.

ఆ రెండు తరాల ఘర్షణా చూసి నేను ఆశ్చర్యపోతుంటాను.

మా బామ్మ ఒక సనాతన సంప్రదాయానికి ప్రతినిధిగా, మా అమ్మ ఒక ఆధునిక వ్యవహారవాదానికి ప్రతీకగా కనిపిస్తుంటారు నాకు.

బామ్మ తొమ్మిదో ఏట పెళ్లి చేసుకుని, పన్నెండో ఏట రజస్వల అయ్యాక కాపురానికి వచ్చింది. ఇప్పుడు ఆవిడకి ఎనభై పైనే వయస్సు.

అంటే ఆ కుందులతో ఆవిడకి కనీసం డెబ్బై సంవత్సరాల పరిచయం. ప్రతిరోజూ పూజ చేసుకోవడం వలన డెబ్బై సంవత్సరాల సాహచర్యం ఉంది.

అది మా పూజా మంటపంలో ఉన్న దేవుడి సింహాసనంలో ఉన్న శివుడు, వినాయకుడు, అమ్మవారు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, కాశీ నుండి తెచ్చిన గంగచెంబు, ఎక్కడ నుంచి ఎవరు తెచ్చారో తెలియని సాలగ్రామం, వీటన్నింటిలాగా పూజా మంటపంలో ఒక భాగం అయిపోయాయి.

ఈ మధ్య సాలగ్రామం కనిపించడం లేదు ఏమైందో మరి.

అందువల్ల ఆ కుందులు మార్చి వేరేవి కొనడం మాకు అంటే నాకు, బామ్మకీ ఇష్టంలేదు.

కొంచెం చీకటిగా ఉండే దేవుడి మంటపం ముందు దేదీప్యమానంగా వెలుగుతూ, కాంతిని నిశ్చలంగా ప్రసరిస్తూ, ఆ దేవుడి విజయానికి ఎత్తిన బావుటాల్లాగా, ధర్మాన్ని చూపించే కరదీపికల్లాగా ఉండేవి ఆ కుందుల్లో దీపాలు.

నాకు సహజంగా దీపాలంటే ఆకర్షణ ఎక్కువ.

నేను పూర్వజన్మలో శలభాన్ని (దీపం పురుగు) కాబోలని నాలో నేనే అనుకుంటూ ఉంటాను.

దీపం జ్ఞానానికి చిహ్నంగా భాసిస్తుందని నాకు

అనిపిస్తుంది. ప్రమిదల్లో, కుందుల్లో, చిమ్నీల్లో రక రకాల దీపాలు.

గాజు దీపాలు, విద్యుద్దీపాలు.

శుభకార్యాలనీ, పర్వదినాలనీ స్మరణీయం చేస్తూ, శోభిల్లచేస్తూ మన జీవితాలను వెలిగిస్తూ మన మనసుకి వెలుగునిస్తూ ఉంటాయి దీపాలు.

హాంగింగ్ లాంప్స్, సెమ్మీలు, అవ్‌లైటర్స్, లాంప్‌షేడ్స్...ఇప్పుడు దీపాల్లో ఎన్నో రకాలు.

ఒకప్పుడు మనుష్యులు ప్రాచీనకాలంలో దీపాలు లేని రోజుల్లో ఎట్లా బ్రతికేవారో అని ఆశ్చర్యం.

ఏకాంతంగా పూజా మంటపం ముందు కూర్చుని ధ్యానం చేసుకోవడం నాకు అలవాటు. ఈ దీపాలవల్ల నా సాకార పూజ విలువ పెరిగిం దని నాకు తోచేది.

మనం రోజూ ఒక కుందులో దీపం వెలిగించడం వేరు, ఒక పురాతన విలువ పొందిన కుందుతో దీపం వెలిగించడం వేరు. ఆ దీపానికి కాంతి విలువతో పాటూ, పురావస్తు విలువ కూడా సంప్రాప్తిస్తుంది.

"అసలు వందేళ్లు దాటిన వస్తువులు పురావస్తువులు అవుతాయి. కనుక అవి ప్రభుత్వపరం అవుతాయి'' అన్నారు మా నాన్న.

అయితే ఒక శతాబ్దికాలానికి ఆ కాలంలో ఒక ఇంట్లో జరిగిన పూజ పురస్కారాలకి సాక్షిగా నిలబడినవి ఆ కుందులు.

మా శతాబ్ది జీవితాలకి సాక్షి ఆ కుందులు.

తమ అనుభవాలను కాలంతో పాటు చీకటిలో కలిపేస్తూ పూజా మంటపంపై ప్రతి ఉదయం పునఃపునః జ్వలిస్తూ ఉండేవి ఆ కుందులు.

వాటికి వినయమూ, అహంకారమూ కూడా ఉన్నట్లు నాకు తోచేది. నిలువెత్తు మంత్రంలాగా ఉండేవి ఆ కుందులు.

ఆరోజున నేను, బామ్మ కలిపి ఏదో పని మీద బయటికి వెళ్లాం. మేం తిరిగి వచ్చేసరికి అమ్మ ఆ ఇత్తడి కుందులు, ఇత్తడి సామాను కొట్లో మార్చేసి కొన్ని కొత్త స్టీలు గిన్నెలు, కొత్త ఇత్తడి కుందులు కొని తెచ్చేసింది.

బామ్మ మాటంటే కాస్తయినా లెక్కలేకుండా ఆవిడ అట్లా స్వతంత్రం తీసుకోవడం నాకూ నచ్చలేదు.

ఆవిడకి కావాలంటే ఒక జత కొత్త కుందులు కొనుక్కుంటే సరిపోయేది. పాత ఇత్తడి సామాను అంతా మార్చడం ఎందుకు?

పోనీ మార్చినా ఆ వందేళ్ళ నాటి కుందులు మార్చడం ఎందుకు? దాని మీద ఘర్షణ జరిగింది.

బామ్మ ఎంతో బాధపడి కంటతడి పెట్టింది. వందేళ్లనాటి కుందులు, మా అత్తగారి నాటివి, మన కెంతో కలసి వచ్చినవి అని.

అమ్మ కాస్త పశ్చాత్తాపపడింది.

"బాలచంద్రికా, త్వరగా బండి మీద వెళ్ళి కొట్లోంచి ఆ కుందులు పట్రా'' అని నాకు పురమాయించింది.

బామ్మ తనూ వస్తానంది.

ఇద్దరం నా కైనెటిక్ హోండా మీద పెద్ద బజారులో ఉన్న అయ్యప్ప స్వామి ఇత్తడి, స్టీలు సామాను దుకాణానికి వెళ్లాం.

అక్కడ అడిగితే షాపు అతను "ఇప్పుడే గోడౌన్‌కి పంపేశాం'' అన్నాడు.

అక్కడి నుంచి లారీలో ఫ్యాక్టరీకో, ఎక్కడికో కరిగించే చోటుకి తీసుకువెళ్తారు అని చెప్పాడు.

గౌడౌన్ అక్కడికి పది కిలోమీటర్లు.

ట్రాఫిక్ సమస్యలు తప్పించుకుంటూ, హడావిడి పడుతూ మేం అక్కడికి వెళ్ళాం. అప్పటికే పాత్రలు లారీలోకి ఎక్కించేశారు.

"ఫలానా షాపు నుండి వచ్చిన ఇత్తడి సామానులో రెండు పాత ఇత్తడి కుందులు ఉన్నాయా'' అని అడిగేరు.

"అవీ మా దగ్గర కళాయి వేసే అతను తీసుకు వెళ్లాడండీ. సరే చిన్న కుందులే కదా అని ఇచ్చాం'' అన్నాడు గోడౌను మేనేజర్.

"ఎక్కడ ఉంటాడు అతను?'' అడిగేను.

"అబ్దుల్లా ఇల్లెక్కడ'' అడిగాడు గోడౌన్ మేనేజర్.

"ఈ దగ్గర్లోనే నేషనల్ కాలనీ'' అన్నాడు ఒక కూలీ.


"చూపిస్తారా'' అని అడిగేను.

"సరే'' అంటూ మా వెంట ఒకతను సైకిలుపై వచ్చి అబ్దుల్లా ఇల్లు చూపించాడు.

చిన్న పెంకుటిల్లు.


బహుశా ఆ ఇంట్లో ఒక భాగంలో అతను అద్దెకి ఉంటున్నాడు కాబోలు. వాకిట్లో చక్కటి పూలమొక్కలు ఉన్నాయి. ఒక మునగచెట్టు ఉంది. ముస్లిములకి మునగచెట్టు చాలా ముఖ్యమట. చిన్నప్పుడు మా ముసల్మాన్ ఫ్రెండ్ ఒక అమ్మాయి చెప్పింది. ఆ ఇంటి అరుగుని ఆనుకుని సన్నజాజి పందిరి ఉన్నది.

అరుగుమీద ఒక ఐదారేళ్ళ పిల్లవాడు ఆడుకుంటున్నాడు. మరో ఏడెనిమిది ఏళ్ళ పిల్లవాడు తెల్లకుర్తా, పైజమా ధరించి లేసు టోపీ పెట్టుకుని ఏదో ఉర్దూ పుస్తకం చదువుకుంటున్నాడు.



# సంచలనం

ఇప్పుడు కత్రినాకైఫ్ గురించే అంతా చర్చించుకుంటున్నారు. ఈమె ఈమధ్య షూటింగ్స్‌లో పాల్గొంటూనే పబ్లిక్ ఫంక్షన్స్‌లో పబ్లిక్ ఫిగర్‌గా ఎదిగిపోయింది. ఇటీవల జరిగిన ఓ ఫంక్షన్‌లో కత్రినాకైఫ్, బిపాషాబసులు కలివిడిగా మాట్లాడుకుంటూ కన్పించారు. 'మేమిద్దరం మంచి ఫ్రెండ్స్. వ్యక్తిగతంగానైనా, వృత్తిగతంగానైనా మేము పరస్పరం సంప్రదించుకుంటూ ఉంటాం' అంటోంది కత్రినా. ఇలా ఇద్దర్నీ చూడడం నేత్రానందం కలిగించిందంటున్నారు ఆ ఫంక్షన్ చూసిన జనం. ఈ ఆనందం పునరావృతం అవుతుందేమో చూడాలి మరి!




## సూర్యుని వేడి ఎంత?

సూర్యగోళం ఉపరితలం ఉష్ణోగ్రత పదకొండువేల డిగ్రీల ఫారన్‌హీటు వుంటుంది. భూగోళం వాతావరణంలో ప్రాణవాయువు, నత్రజని నీటి ఆవిరి ప్రసరిస్తూ ఉన్నట్లే సూర్యగోళం వాతావరణంలో ఇనుము, సీసం, తగరం, రాగి, వెండి, తుత్తునాగం మొదలగు దృఢమైన లోహాలు అన్ని ద్రవ రూపంలో కరిగి, ఉడికి ఆవిరిగా, వాయువులుగా ప్రసరిస్తాయి. ఇతర మండే పదార్థాలవలెనే సూర్యుని పై తలం కంటే లోపల అధిక ఉష్ణం వుంటుంది. సూర్యుని కేంద్ర ఉష్ణోగ్రత సుమారు ఎనిమిది వందల లక్షల డిగ్రీల ఫారెన్‌హీటు. బాగా చల్లని పై తలం వేరు చేయగలిగితే సూర్యుని వేడి భూమిని, భూమిమీద స్థావరాలను ఒకే ఒక్క క్షణంలో బూడిదగా మార్చగలదు.

## యూరప్‌లో పెద్ద కోట

మాస్కోలోని క్రెమ్లిన్ భవనాన్ని ఒక చిన్న నగరంగా పేర్కొనవచ్చు. ఈ అందాలు చిందే పెద్ద కోట ప్రపంచంలోనే అతి పెద్ద నిర్మాణం. దశలవారీగా ఈ సుందర నగరం నిర్మించడానికి ఆరువందల సంవత్సరాల కాలం పట్టింది. క్రెమ్లిన్ భవనాలన్నీ ప్రపంచ ప్రసిద్ధి పొందినవే. క్రెమ్లిన్‌లోని అతి పెద్ద నిర్మాణం గ్రాండ్ ప్యాలెస్ పంథొమ్మిదవ శతాబ్దంలో నిర్మించబడింది. క్రెమ్లిన్‌లోని ఎత్తయిన బెల్ టవర్ దగ్గర వున్న కింగ్ ఆఫ్ బెల్స్ ప్రపంచంలో అతి పెద్దది. దీని బరువు రెండువందల పదహారు టన్నులు. ఎత్తు ఇరవై అడుగులు. ప్రపంచంలోనే పెద్ద ఫిరంగి కూడా అక్కడే వుంది.

-ఎ.ఎస్.ఎల్.మహో[illegible]




మమ్మల్ని చూసి ఐదారేళ్ళ పిల్లాడు లోపలికి వెళ్లి వాళ్ళ అమ్మ కాబోలు, ఒకావిడని వెంటబెట్టుకు వచ్చాడు.

ఆవిడ వెనకే అబ్దుల్లానే కావచ్చు. అతనూ బయటికి వచ్చాడు. అతను తెల్ల పైజమా, లాల్చీ వేసుకున్నాడు. గడ్డం పెంచుకున్నాడు.

మేం కుందుల కోసం వచ్చామని చెప్పాం.

మమ్మల్ని లోపలికి రమ్మన్నారు.

వాళ్ళ ముందుగదిలో ఒకటే కుర్చీ ఉన్నది. ఒక మంచం వేసి ఉన్నది. గోడకి ఒక చెక్క షెల్ఫ్ కొట్టి ఉంది.

దానిపైన మక్కా మజీదు ఫోటో, పవిత్ర ఉర్దూ అక్షరాలు, పవిత్ర 786 సంఖ్య కలిగిన మరో ఫోటో ఉన్నాయి. వాటి ముందు మా శతాబ్ది కుందులు వెలిగించి ఉన్నాయి.

దీపశిఖ నిలిచి వెలుగుతూ ఆ గదికంతా కాంతిని ప్రసాదిస్తోంది. అక్కడ ఒక చక్కని పవిత్ర ఆధ్యాత్మిక వాతావరణం అలముకున్నది.

"ఒక్క క్షణం కూర్చోండి. కడిగి ఇచ్చేస్తాం" అన్నారు ఆ దంపతులు.

"వద్దు అమ్మా. ఉండనీ నీ పేరేమిటో?" అన్నది బామ్మ.

"సైరాబాను" అన్నది ఆవిడ.

"ఆఁ సైరాబానూ, ఉండనీ. మీ ఇంట్లో ఉంటేనేం? మా ఇంట్లో ఉంటేనేం? ఏ దేవుడి దగ్గర ఉన్నా ఒక్కటే" అంది బామ్మ అనూహ్యంగా.

నాకు ఆశ్చర్యం వేసింది.

"మీరు వాడుకోండి అవి. దేవుడి దగ్గర పెట్టిన దీపం తీయకూడదు" అంది బామ్మ.

"మాకు ఈ దీపాలు వెలిగించే సంప్రదాయం లేదు. అయినా మేం ఈ దీపసమ్మెలు (కుందులు) బావున్నాయని వెలిగించాం. రేపట్నుంచీ ఇందులో సాంబ్రాణి పొగ వేసుకుందాం దేవుడికి అనుకుంటున్నాం" అన్నారు వాళ్ళు.

"అవి మీకు బహుమతిగా ఇచ్చాను" అన్నది బామ్మ.

మేం తిరిగి వచ్చేస్తుంటే సైరాబాను కొన్ని మొలక్కాడలు, పూలు కోసి మాకు ఇచ్చింది.

ఆ కుందుల కోసం ఇంట్లో అంత బాధపడిన బామ్మ ఇప్పుడు ఇంతలా ఎట్లా సర్ది చెప్పుకుందో తనకి తాను నాకు అర్థం కాలేదు.

దారిలో అడిగాను నేను. "బామ్మా! ఇంట్లో అంత బాధపడ్డావు ఆ కుందుల కోసం. తీరా ఇంత దూరం వచ్చాక అవి వాళ్ళనే తీసుకోమంటావేం?" అని.

బామ్మ నవ్వింది.

"అదికాదు బాలచంద్రికా. దీపం ఉన్నది వెలగడానికే కదా. వాళ్ళు అవి వెలిగించారు. ఆ కుందులు ఏ దేవుడి ముందు వెలిగితేనేం. ఎవరింట్లో అయినా దేవుడు ఒక్కడే కదా" అన్నది బామ్మ.

"అవి వాళ్లకి ప్రాప్తం ఉన్నాయి" అంది బామ్మ.

"ఒకరికి దక్కిన సొమ్ము మనం ఇంక అడగకూడదు" అన్నది బామ్మ.

ఆవిడ విజ్ఞతకి నాకెంతో ముచ్చట కలిగింది.

ఆ విధంగా మా తాతయ్య కాలం నాంటి శతాబ్ది కుందులు అబ్దుల్లాకి, సైరాబానుకి దక్కాయి. మా పూజగదిలో వందేళ్ళు వెలిగిన కుందులు ఇప్పుడు శ్రామికవాడలో ఒక కార్మికుడి ఇంట్లో పూజాచిత్రాల ముందు వెలుగుతున్నాయి.

శతాబ్ది కాలం హైందవ సంప్రదాయంలో దేవుడికి వెలుగుపట్టి గౌరవించిన కుందులు ఇప్పుడు ముసల్మాను మందిర చిత్రాలముందు ఇస్లాంకు వెలుగుపడుతున్నాయి.

మతాలు ఏవైనా, సామాజిక వర్గం ఏదైనా ఆ కుందులు లౌకికంగా వర్తిస్తూ పారలౌకికతకు వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఎక్కడ వెలిగినా ఆ దీప కాంతి దేదీప్యమే.

జ్ఞానదాయకమే.

వెలుగు అందరికీ సమానమే దేవుడిలాగా.

భక్తి మనస్సుకి వెలుగునిచ్చినట్లే మత భేదం లేకుండా ఆ కుందులు వెలుగుని వారి గృహంలో ప్రసరిస్తున్నాయి.

అంతేకాదు ఎప్పుడు వస్తువులతో అనుబంధం కలిగి ఉండాలో, ఎప్పుడు అనుబంధాలకి అతీతంగా ప్రవర్తించాలో కూడా నేను ఆ సంఘటన ద్వారా గ్రహించాను. నేర్చుకున్నాను.

బామ్మ నేనూ ఇంటికి వచ్చేశాం.

దారిలో నేను ఇంకో జత కుందులు అచ్చంగా బామ్మకి కొనిపెడతానంటే ఆవిడ వద్దన్నది.

"మీ అమ్మ కొన్నదిగా. చాల్లే. ఇంకా ఎన్నాళ్ళు నా పెత్తనం" అన్నది.

శతాబ్ది కుందులతో పాటూ బామ్మకి పెత్తనం చేయాలనే కోరిక కూడా పోయిందని, ఆవిడ మానసికంగా విశ్రాంతి పుచ్చుకోవాలని అనుకుంటోందని గ్రహించి అప్పుడు మాత్రం నేను విస్తుపోయాను.

ఒక్కో సంఘటన ఒక్కో మనిషి మీద ఒక్కొక్కలాగా ప్రభావం చూపిస్తుంది కదా!

★